ప్రజాశక్తి
మంగళవారం 30 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఎంటిఎంసికి యూజిడి

- ప్రైవేటు సంస్థ భాగస్వామ్యంతో నిర్మాణానికి అనుమతి
- రూ.1673 కోట్ల అంచనాలతో మంత్రి వర్గం ఆమోదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంగళగిరి, తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వికేంద్రీకృత అండర్ గ్రౌండ్ డ్రెయినేజి, మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం ఎట్టకేలకు అనుమతి చ్చింది. అయితే నిర్మాణం, నిర్వహణను ప్రైవేటు సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.1673.51 కోట్ల అంచనాలతో రూపొందించిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి సోమవారం ఆమోదించింది. ఈ ప్రాజెక్టును హైబ్రీడ్ అన్యూటి మోడల్ కింద రెండు దశల్లో అమలు చేయనున్నారు. మొత్తం కార్పొరేషన్ పరిధిని ఏడు జోన్లుగా విభజించారు. ఫేజ్-1లో ఏడు జోన్ల పరిధిలో 300 కిలో మీటర్ల యూజిడి, 4 లిఫ్టు స్టేషన్లు, 26.48 ఎంఎల్‌డి సామర్ధ్యంతో ఎస్‌టిపిలు నిర్మిస్తారు. ఫేజ్-2లో 13 జోన్లలో 231 కిలో మీటర్ల యుజిడి నెట్‌వర్కు, 14 లిఫ్టులు, 21.03ఎంఎల్‌డి సామర్ధ్యంతో ఎస్‌టిపిల నిర్మాణం చేపట్టనున్నారు. ఇందులో ప్రభుత్వం, సిఆర్‌డిఎ 40 శాతం నిధులు, మిగిలిన 60 శాతం నిధులు ప్రైవేటు కాంట్రాక్టు

సంస్థ నిధులతో చేపడతారు. ప్రైవేటు సంస్థకు ఏడాదికి ఒకసారి తిరిగి నిధులు చెల్లిస్తారు. అయితే ప్రజల నుంచి వసూలు చేసే డ్రెయినేజి సెస్సు నిధులతోనే ప్రవేటు సంస్థకు నిధులు చెల్లించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి విధి విధానాలు విడుదల కావాల్సి ఉంది.

మొత్తం అంచనాలు రూ.1673 కోట్లు కాగా ఇందులో వాస్తవ నిర్మాణ ఖర్చు 1111.03 కోట్లుగా అంచనాలు రూపొందించారు. ఇందుకు వడ్డీ రూ.428.81 కోట్లు, జిఎస్‌టి రూ.77.20 కోట్లు చెల్లింపునకు ఆమోదం తెలిపారు. ఇందులో ఫేజ్-1లో రూ.604 కోట్లు, ఫేజ్-2లో రూ.563.18 కోట్లు ఖర్చవుతుదని అంచనా వేశారు. అమరావతి క్యాపిటల్ సిటీలో భూసమీకరణ పథకం అమలులో భాగంగా లే ఔట్‌లలో ట్రంక్ ఇన్‌ఫ్రాక్చర్‌తో అనుబంధంగా జోన్-8 ఏరియాలో కృష్ణాయపాలెం, వెంకటపాలెం, పెనుమాక, ఉండవల్లి గ్రామాల్లో పక్కనే ఉన్న జోన్‌లలోని పెనుమాక లే అవుట్‌లో ప్యాకేజి 51 కింద రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా తదితర పనులకు కోసం అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. రూ.1358 కోట్ల అంచనాలతో రైతులకు కేటాయించనున్న రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక వసతులు కల్పించనున్నారు. ఉండవల్లి ఫ్లడ్ పంపింగ్ స్టేషన్-2 నిర్మాణానికి రూ.443.76 కోట్లతో ప్రతిపాదించిన పనులకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. వాగుల ద్వారా వచ్చే నీటికి ఎత్తిపోసేందుకు వీలుగా పంపింగ్ స్కీమ్‌ను చేపట్టనున్నారు. రాజధాని ప్రాంతంలో మరికొన్ని పనులకు కూడా సిఆర్‌డిఎకు అనుమతిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

అమరావతిలో ర్యాలీ

సిఐటియు మహాసభ జయప్రదం కోసం కార్మిక ర్యాలీలు

ప్రజాశక్తి - అమరావతి, మాచర్ల

విశాఖలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదం కోసం మండల కేంద్రమైన అమరావతిలో సోమవారం సిఐటియు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సత్తెనపల్లి రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి అమరేశ్వర దేవాలయం వరకు సాగిన ర్యాలీలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు బి.సూరిబాబు మాట్లాడారు. నాయకులు జి.సతీష్, రాంబాబు, శ్రీను, వెంకటేశ్వరు, ఎస్.రాజ్‌కుమార్, టి.సూరిబాబు, మొహిద్దీన్ వలి, టి.లక్ష్మణ్ కె.రాజు, హుస్సేన్, సుభాని పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో మాచర్ల పట్టనంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో సిపిఎం నాయకులు బి.మహేష్ మాట్లాడారు. నాయకులు వై.సురేష్, వి.వెంకట్రావు, వెంకటరత్నం, శోభన్‌కుమార్, బి.మహేష్ పాల్గొన్నారు.

నేరాలు 13 శాతం తగ్గుదల : ఎస్పీ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

సమర్ధవంతమైన పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ చెప్పారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024తో పోల్చుకుంటే 2025లో 13 శాతం నేరాలు తగ్గాయని, 2024లో 10,252 నేరాలు నమోదు కాగా 2025లో 8,937 నమోదయ్యాయని, రోడ్డు ప్రమాద మరణాలు 25 శాతం తగ్గాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపామని, గంజాయి విక్రయాల్లో 91 కేసులు నమోదు చేసి 221 కిలోల సరుకును

▶ 2లో

వివరాలు చెబుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

గత రెండేళ్లలో జిల్లాలో జరిగిన నేరాల వివరాలు

నేరాలు	2024	2025
మహిళలపై దాడులు	1040	1052
అత్యాచారాలు	81	76
పోక్సో కేసులు	149	149
ఎస్‌సి,ఎస్‌టిలపైదాడి	125	127
రోడ్డు ప్రమాదాల్లో మృతులు	439	335
ప్రమాదాల్లో గాయపడిన వారు	698	781
చోరీ కేసులు	1054	1090
సైబర్ నేరాలు	113	102
శారీరక నేరాలు	1100	1022
మొత్తం నేరాలు	10252	8937

7 గంటల తర్వాత మద్యం దుకాణాలను మూసేయించండి

అల్లర్లకు అవకాశం లేకుండా చూడాలని ఐద్వా వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నూతన సంవత్సరం సందర్భంగా మంగళ, బుధ, గురువారాల్లో మద్యం దుకాణాలు రాత్రి 7 గంటల తర్వాత మూసేలా చర్యలు తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తెనపల్లి పట్టణ కమిటీ కోరింది. ఈ మేరకు స్థానిక ఎక్సైజ్ సిఐ

▶ 2లో

ఆటో స్టాండ్ వద్ద మాట్లాడుతున్న ముత్యాలరావు

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా వచ్చేనెల 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభలో గుంటూరు నగరంలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి పిలుపునిచ్చారు. సిఐటియు గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం ప్రచారజాత నిర్వహించారు. గుజ్జనగుండ్ల సెంటర్‌లో జాతను ప్రారంభించిన వై.నేతాజీ మాట్లాడుతూ కార్మికులు స్వాతంత్ర్యం రాక ముందు నుండి పోరాడి, త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని, 29 చట్టాలు రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా 4 లేబర్‌కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. మోడీ విధానాలను భుజనానికి ఎత్తుకున్న రాష్ట్రప్రభుత్వం కూడా పని గంటలు పెంచుతూ, మహిళా కార్మికుల్ని రాత్రిషిష్ట్ పనికి అనుమతిస్తూ ఇటీవల ఆదేశాలు ఇవ్వటం దుర్మార్గమన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం పునరుద్ధరిస్తామని కూడా పునరుద్ధరించలేదని, క్లైమ్స్ పరిష్కరించలేదని అన్నారు. గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు డాలర్‌కు రూపాయి విలువ రూ.64కు పెరిగిందని గగ్గోలు పెట్టిన మోడీ 11 ఏళ్ల పాలనలో రూ.94కు చేరినా నోరు మెదపట్లేదని విమర్శించారు. విద్యుత్తు రంగం మొత్తాన్ని ప్రైవేటు పరంచేసి, అదానీకి అప్పజెప్పే యత్నం చేస్తున్నారని, దీనివల్ల విద్యుత్తు చార్జీలు పెరిగి సామాన్యులపై భారం పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. హిందూ కళాశాల కూడలిలోని ఆటోస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ బి.ముత్యాలరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరిచే విధానాలను అవలంబిస్తోందని అన్నారు. రవాణా, ఆటో కార్మికులపై చిన్నచిన్న పొరపాట్లకు కూడా జైలు శిక్షలు విధించే విధంగా చట్టాల్లో మార్పులు చేశారని విమర్శించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుండా అన్నింటికీ డ్రైవర్లనే బాధ్యులను చేసి శిక్షించడం సరికాదన్నారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కో-కన్వీనర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. ముఠా కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ ఖాసింవలి, షేక్ మస్తాన్‌వలి, షేక్ బాష, రాము, షేక్ ఖాసీం షహీద్, జిలాని, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అంజుమన్ భూముల సేకరణ తగదు

- జిల్లా కలెక్టర్ ప్రకటనను ఉపసంహరించాలి
- ముస్లిమ్ నేతలు, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

మాట్లాడుతున్న ముస్లిమ్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ కలీం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అంజుమన్ భూములను భూ సేకరణ ద్వారా తీసుకోవాలన్న ప్రభుత్వ ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిమ్ నేతలు డిమాండ్ చేవారు. ఈ మేరకు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గుంటూరు అంజుమన్ భూముల కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన విరమించుకోవాలని కోరుతూ స్థానిక అంజుమన్ షా ఖానాలో ముస్లిమ్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి ముస్లిమ్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ కలీం అధ్యక్షత వహించారు. అంజుమన్ ఇస్లామియా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే షేక్ నంబూరు సుభాని మాట్లాడుతూ చిన్న కాకానిలోని అంజుమన్ సంస్థ పేరున ఉన్న 71.57 ఎకరాలను భూసేకరణ ద్వారా తీసుకోవడానికి జారీ చేసిన ప్రకటన సరికాదన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ 11 నెలల క్రితం కలెక్టర్ ఐటి మంత్రిత్వ శాఖ ఒఎస్‌డి నుంచి వచ్చిన లేఖ ఆధారంగా భూ

▶ 2లో

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తనపై కేసు

ప్రజాశక్తి-ఈపూరు

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వేణుగోపాల్ సోమవారం తెలిపారు. ఆరేపల్లి గ్రామానికి చెందిన పూజల లక్ష్మీ ఈనెల 27వ తేదీన ఇంటిలో నిద్రిస్తుండగా ఆ ఇంట్లోకి ఆరేపల్లి ముప్పాళ్ళ గ్రామానికి చెందిన ముద్దా తిరుపతిరావు ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

7 గంటల తర్వాత మద్యం దుకాణాలను మూసేయించండి

(మొదటి పేజీ తరువాయి)

విజయ్‌కుమార్‌కు నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఐద్వా పట్టణ కార్యదర్శి గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా యువకులు అధిక సంఖ్యలో మద్యం సేవించి రోడ్లపై అల్లర్లు చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించే అవకాశం ఉందని, మహిళల పట్ల తీవ్ర ఇబ్బందికరంగా ప్రవర్తించే అవకాశం ఉందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలకూ అవకాశం ఉందన్నారు. సిఐ స్పందిస్తూ మద్యం విధానం ప్రకారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు అమ్మేలా ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని అన్నారు. వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజని, నాయకులు డి.విమల, ఎం.జ్యోతి, కె.సుధారాణి, షేక్ ఆయేష పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న డిఇఇ

ఇళ్లను నిర్మించుకుంటే చర్యలు తప్పవు : డిఇఇ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపాలిటీ కింద గత ప్రభుత్వ వేసిన లే అవుట్లలో ఇళ్ల స్థలాలు మంజూరైన ఆప్షన్-3 ఇళ్ల పై మండల గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో ఆ శాఖ డిఇఇ భాజోజీ నాయక్ సోమవారం సమావేశం నిర్వహించారు. పనులు ఆపివేసిన కాంట్రాక్టర్స్ ఇళ్ల పనులు 15 రోజుల్లో మొదలు పెట్టకుంటే వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆన్‌లైన్‌లో వ్యత్యాసం ఉన్న నిర్మాణ దశలు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఏఇ మరియ దాసు, వర్కిన్స్పెక్టర్స్ అలీ, కిన్నెర తేజ, కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

జడ్‌పి విద్యార్థిని నాగసాయికి అభినందన

ప్రజాశక్తి - తెనాలి

పాఠశాల స్థాయిలోని డ్రాయింగ్ లోయర్ హైయర్ గ్రేడ్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి సరళ వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 2025న నిర్వహించిన డ్రాయింగ్ పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థిని యు. నాగ సాయి హయ్యర్ గ్రేడ్ పాస్ అయ్యింది. పాఠశాల స్థాయి లోనే లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు పాసైన సందర్భంగా ప్రధానోపాధ్యాయినితో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అంకమ్మ రావు, డ్రాయింగ్ మాస్టర్ వెంకట కృష్ణ, వినయ్, అరుణ, తేజ అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

5వ రోజుకు ఎడ్ల పందేలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఆంధ్రరాష్ట్రానికే ఒంగోలు జాతి పశు సంపద గర్వకారణమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అఖిల భారత స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు సోమవారం 5వ రోజుకు చేరాయి. పోటీలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు వర్చువల్‌గా ప్రారంభించగా ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్, జిడిఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు హాజరయ్యారు. ఆయా కేటగిరిలలో వివిధ ప్రాంతాల నుండి 200లకు పైగా ఎడ్ల జతలు పోటీల్లో పాల్గొననున్నాయి.

కాంట్రాక్టర్లకు అనుమతులివ్వండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన మట్టి, ఇసుక, గ్రావెల్ తవ్వకాల కోసం కాంట్రాక్టర్లకు అవసరమైన అనుమతులివ్వాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. రెవెన్యూ, అటవీ, కాలుష్య నివారణ, మైనింగ్, సీఆర్డీఏ అధికారులతో సోమవారం సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇబ్బందులేకుండా, ప్రజా సంపద దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ముడి సరుకు సేకరణకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఎంపిక చేసిన కాంట్రాక్టర్లకు రోడ్లు, భవనాలు నిర్మించేందుకు అవసరమైన మట్టి, ఇసుక, గ్రావెల్, రాడ్ మెటల్‌ను సమీపంలో అమరావతి, క్రోసూరు మండలాల నుంచి సేకరించే విషయంపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం కోరినట్లు చెప్పారు. సమావేశంలో సిఆర్‌డిఎ ఇఇ రవికుమార్, మైన్స్ అండ్ జువాలజీ అధికారి వై.నాగయ్య, అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ (ఏపిపిసిబి) ఎమ్‌డి నజీమా బేగం, సత్తెనపల్లి ఆర్డీఓ రమణాకాంత్‌రెడ్డి, అమరావతి, క్రోసూరు తహశీల్దార్లు డానియేల్, వెంకట నాగరాజు, సర్వేయర్ రవితేజ, బి.జె.ఆర్ కాంట్రాక్టర్ అనిల్ కుమార్, ఎన్.సి.సి డిజీఎం ఖాదర్‌బాష పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీతో రూ.3 కోట్లకుపైగా నష్టం

రైతులు కాపలదార్లను ఏర్పాటు చేసుకోవాలి : విద్యుత్ శాఖ ఇఇ

ప్రజాశక్తి - మాచర్ల, మాచర్ల రూరల్

పొలాల్లోని ట్రాన్స్ ఫార్మర్ల చోరీలు ఎక్కువగా ఉన్నాయని, మాచర్ల విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికి సుమారు 280 ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురయ్యాయని, రూ.మూడు కోట్లకు పైగా నష్టం కలిగిందని విద్యుత్ శాఖ ఇఇ సింగయ్య తెలిపారు. రాగి తీగ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రమే చోరీకి గురవుతున్నాయని, ఒక ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరిగితే అది కేసు నమోదు కావడం, ఆ తర్వాత డిపార్ట్మెంట్ దానినిపై అధికారులకు పంపించి కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయటం జరుగుతుందని చెప్పారు. ఈలోగా రైతుకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రైతుల స్వచ్ఛందంగా ప్రతి గ్రామంలో కాపలాదారుని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అనుమానితులు కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, రైతులు పూనుకుంటేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. పోలీసులు ఈ విషయంపై ప్రత్యేక దష్టి సారించి చోరుల్ని పట్టుకొని శిక్షించాలని కోరారు.

50 శాతం రాయితీతో విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణ

మాచర్ల సబ్ డివిజన్ పరిధిలో గృహ వినియోగదారులు 50 శాతం రాయితీతో వారి అదనపులోడిని క్రమబద్ధీకరించుకోవచ్చని ఎడిఇ రామయ్య తెలిపారు. తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి కిలోవాట్‌పై రూ.వెయ్యి లబ్ధి పొందవచ్చని, వినియోగదారులు తమ సర్వీస్ నంబరుతో తమ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు. ఈనెల 31వ తేదీ వరకు అమల్లో ఈ అవకాశం ఉందన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - తెనాలిరూరల్ : గురువులపట్ల గౌరవం, క్రమశిక్షణతో విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్‌తో కలిసి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎంఇఓ మాట్లాడుతూ విద్యా ర్థులు కృషి, పట్టుదలతో విద్యనభ్యసించి తల్లితండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం టి.రాఘవయ్య, సొసైటీ సభ్యులు బి.సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

నేరాలు 13 శాతం తగ్గుదల : ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

స్వాధీనం చేసుకున్నామని, గంజాయి విక్రయం, వినియోగం, రవాణాకు సంబంధించి 403 మందిని అరెస్టు చేశామని, గత రెండు నెలల్లో 200 మందికి పైగా అరెస్టు చేసి జైలుకు పంపామని వివరించారు. 'సంకల్పం' కార్యక్రమం ద్వారా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రచారం చేస్తున్నామన్నారు. సైబర్ నేరాల్లో మోసాలకు సంబంధించి 102 కేసులు నమోదు కాగా రూ.1.47 కోట్లను రికవరీ చేసి బాధితులకు ఇప్పించామన్నారు. ఆస్తి చోరీ కేసులు 2024లో 1,054 కేసులు నమోదు కాగా, 2025లో 1,090 కేసులు నమోదయ్యాయని తెలిపారు. కోర్టు శిక్షల్లో చరిత్రాత్మక పురోగతిని సాధించామని, 2025లో 3,997 కేసుల్లో శిక్షలు పడగా లోక్ అదాలత్ ద్వారా 7,634 కేసుల పరిష్కారమైనట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అదుపులోకి తీసుకొని, రూ.11.88 కోట్ల రికవరీతోపాటు 176 కేసుల్లో బాధితులకు ఆస్తి తిరిగిచ్చామన్నారు. జిల్లాలో 1458 మంది రౌడీషీటర్లు ఉండగా 955 మంది పోలీసులు పిలిచినప్పుడు హాజరవుతున్నారని, ఆచూకీ తెలియని 503 మంది కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, భారీ మొత్తంలో మత్తు పదార్థాలు, వాహనాలు స్వాధీనం చేసుకున్నామని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై రూ.3.47 కోట్ల చలానా వసూలు చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న 11 మంది రౌడీలను పీడీ యాక్టు ద్వారా, గంజాయి వ్యాపారంలో వృత్తిగా ఉన్న 13 మందిని మాదకద్రవ్యాల నిరోధక చట్టం ద్వారా నిర్బంధించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్‌పిలు రమణమూర్తి, ఎ.హనుమంతు, డిఎస్‌పి జి.శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ ఎ.శ్రీనివాస్, డిసిఆర్‌బి సిఐ నరసింహారావు పాల్గొన్నారు.

7న ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్

ప్రజాశక్తి - కొల్లిపర : మహిళలు క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని తెనాలి గైనకాలజిస్ట్ డాక్టర్ శారద అన్నారు. సోమవారం కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో శిశుమందిర్ పాఠశాలలో తూములూరు గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూలులోని బాలికలకు, మ హిళలకు సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగించారు. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయని, దీంతో మహిళలకు ఎక్కువ శాతం వివిధ రకాల క్యాన్సర్లు బారిన పడి మృతి చెందుతున్నారన్నారు. ప్రతి మహిళ క్యాన్సర్ పై అవగాహన పెంచుకొని క్యాన్సర్ రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని డాక్టర్ శారద అన్నారు. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ మహిళలు చేయించుకోవడం వల్ల రాబోయే రోజుల్లో వారికి ఎలాంటి దుష్పరిణామాలు ఉండవని కేవలం ఈ వ్యాక్సిన్ వల్ల ఒక్క సర్వైకల్ క్యాన్సరే కాకుండా మరిన్ని కొన్ని రకాల క్యాన్సర్లను కూడా వ్యాక్సిన్ వల్ల నిరోధించవచ్చని తెలిపారు. 9 నుండి 15 సంవత్సరాలు లోపు చిన్నారులు మొదటి డోసు వేసుకున్న ఆరు నెలల తర్వాత మరల తప్పనిసరిగా రెండవ డోసు వేయించుకోవాలని సూచించారు. కేవలం పిల్లలే కాకుండా 45 ఏళ్లలోపు వయసు మహిళలు కూడా ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చని. 15 సంవత్సరాల నుండి 45 ఏళ్లలోపు వారు మూడుసార్లు వ్యాక్సిన్ వేయించుకో వాలన్నారు. జనవరి 7వ తారీఖున గ్రామంలో తూములూరు గ్రామ అభివృద్ధి కమిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారి సహకారంతో మహిళలకు ఉచితంగా అందిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ గ్రామంలోనే ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తూములూరు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లా సత్యనారాయణ, ఉయ్యూరు ఉమామహేశ్వర్ రెడ్డి, యతేంద్రరెడ్డి, వింత వేణుగోపాల్ రెడ్డి, స్కూల్ కమిటీ సభ్యులు వెంకటప్పరెడ్డి, విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

అంజుమన్ భూముల సేకరణ తగదు

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఒఎస్‌డి కోరితే భూములు కేటాయించారా? లేదా దీని వెనక ఎవరైనా అదృశ్య శక్తులు ఉన్నాయని అని ప్రశ్నించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ అంశంపై అధికారులతో, సంఘ పెద్దలతో పాటు న్యాయ నిపుణులనూ సంప్రదించి స్పందిస్తామన్నారు. వైసిపి నగర అధ్యక్షులు నూరి ఫాతిమా మాట్లాడుతూ ఈ అంశంపై తమ పోరాడుతుందని, పార్టీ అధిష్టానం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్తామని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం తన ప్రకటనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టే ఆందోళనలకు తాము పూర్తి మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ముస్లిమ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి మాట్లాడుతూ భూ సేకరణ ప్రకటనలో తెలిపినట్లు అంజుమన్ భూములు వక్ఫ్ సంస్థ పేరిట ఎప్పుడు బదిలీ అయ్యాయో తెలపాలన్నారు. సమావేశంలో ముస్లిమ్ సమైక్యవేదిక రాష్ట్ర నాయకులు అబ్దుల్ కలాం, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎం జియావుద్దీన్, ముస్లిమ్ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, సయ్యద్ ఆదమ్ సాహెబ్, షేక్ గౌస్ బాషా, ఎమ్‌డి అస్లాం, ఆవాజ్ నాయకులు షేక్ బాషా, టిడిపి నాయకులు హాజీ షేక్ షౌకత్, హైకోర్టు న్యాయవాది షేక్ సలీం పాషా, షేక్ షంషు పీర్ జాదా, షేక్ మీరావలి, వైసిపి, టిడిపి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతోపాటు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 14 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ జె రామప్పలనాయుడు అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి, అలాగే రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలు దాఖలైనట్లు చెప్పారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత విభాగాలకు అర్జీలను పంప నున్నట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏసిపి వాణి, రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, ఎంఏ శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్ జయకర్ విల్సన్ పాల్గొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 14 అర్జీలు దాఖలు అయ్యాయి. రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖలకు సంబంధించి మూడు చొప్పున, పంచాయతీరాజ్, మున్సిపాలిటీకి సంబంధించి రెండు చొప్పున, ఇరిగేషన్ శాఖకు సంబంధించి ఒక అర్జీ దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భావన కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరావుపై యువకుడు దాడి

కత్తితో 2 పోట్లు పొడిచిన యువకుడు - పోలీసుల అదుపులో నిందితుడు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట లోని భావన కళాశాల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు (ఎం.ఎస్.ఆర్) పై యువకుడు కత్తితో దాడికి పాల్పడ్డాడు. సోమవారం నరసరావుపేట పట్టణం ఎస్.ఎస్.ఎన్ కళాశాల ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్న సమయంలో బొల్లాపల్లికి చెందిన వెంకటేష్ అనే యువకుడు మంకీ క్యాప్ ధరించి కత్తితో పొడిచి చంపేందుకు ప్రయత్నం చేశాడు. దాడిలో ఎం.ఎస్.ఆర్ కు రెండుచోట్ల కత్తి గాయాలు అయ్యాయి. స్పందించిన స్థానికులు యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి 1వ పట్టణ పోలీసులకు అప్పజెప్పి ఎం.ఎస్.ఆర్‌ను నరసరావుపేట లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. గత ఏడాది భావన కళాశాలలో భవనం 2 వ అంతస్తు నుండి విద్యార్థిని దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా అప్పట్లో ఆమె కుటుంబ సభ్యులకు కళాశాల యాజ మాన్యం కొంత ఆర్థిక సహాయం చేసింది. కుమార్తె మృతితో తండ్రి మానసికంగా కృంగిపోయి మృతి చెందాడు. చెల్లి, తండ్రి మృతికి కారణమైన కళాశాల యాజమా న్యంపై కక్ష పెంచుకున్న వెంకటేష్ గత కొంత కాలంగా ఎంఎస్ఆర్ రోజువారీ దినచర్యలు గమనించి సోమవారం పక్కా ప్రణాళికతో దాడికి పాల్పడ్డాడు. నిందితుడిని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ప్రస్తుతం శ్రీనివాసరావు పరిస్థితి నిలకడ గా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్లాట్ల కొనుగోలులో బీసీలకు రాయితీ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

ఇండస్ట్రియల్ ఎస్టేట్ లలో బిసిలకు ప్లాట్లు కొనుగోలులో 75శాతం రాయితీ ఇవ్వాలని కోరుతూ సోమవారం సచివాలయంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్‌కి ఏపీ బిసి ఎంటర్‌ప్రన్యూర్స్ ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఇండస్ట్రియల్ పార్కులు మరియు ఎం. ఎస్. ఎం. ఈ పార్కులను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ముందడుగును స్వాగతిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్కులలో వెనుకబడిన తరగతుల వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, ఇప్పటికే ఉన్న కొనుగోలు సబ్సిడీకి సంబంధించిన జీవోను అమలు చేయవలసిందిగా కోరేమని అన్నారు. 2014- 2019 కాలంలో, అన్ని ఇండస్ట్రియల్ పార్కులలో బీసీలకు 50శాతం కొనుగోలు సబ్సిడీ అందించబడిందని, అయితే 2019 - 2024 మధ్యకాలంలో బిసి పారిశ్రామికవేత్తలకు ఈ సబ్సిడీ నిలిపివేయబడిందని చెప్పారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఇండస్ట్రియల్ పార్కులలో ప్లాట్లు కొనుగోలు చేసిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కొనుగోలు సబ్సిడీని 50శాతం నుండి 75శాతం వరకు పెంచుతూ ఒక జీవోను జారీ చేసిందని అది అభినందనీయం అని అన్నారు. కానీ బీసీలకు ఇప్పటికే ఉన్న 50శాతం కొనుగోలు సబ్సిడీ కూడా ప్రస్తుతం అమలు కావడం లేదని, అందువల్ల, ఇండస్ట్రియల్ పార్కులు, ఎం. ఎస్. ఎం. ఈ - పార్కులలో ప్లాట్లు కొనుగోలు చేసే బ్యాక్‌వర్డ్ క్లాసులకు కూడా ఎస్సీ ఎస్టీ వర్గాలకు సమానంగా 75శాతం కొనుగోలు సబ్సిడీని అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లుగా తెలిపారు. సెక్రెటరీ యువరాజ్ స్పందిస్తూ నా పరిధిలో ఉన్నంత వరకు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చినట్లుగా చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎస్ రామరాజు, ఎం కోటేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, చిరంజీవి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం, రిప్రజెంటెండ్ బై మేనేజర్ వారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని చల్లా విజయరాజు గారి భార్య కృష్ణవేణి గారు ది. 19-11-2025న పిడుగుళ్ళ సబ్ రిజిస్ట్రారు వారి వారి ఆఫీసులో దస్తావేజు నెం. 10846/2025రుగా రిజిష్టర్ కాబడిన సెటిల్‌మెంటు దస్తావేజు రీత్యా దాఖలు పొందిన షెడ్యూలు ఆస్థిని సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

ఇట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని చల్లా విజయరాజు గారి భార్య కృష్ణవేణి గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరి ఏ విధమయిన అభ్యంతరములు గాని ఉన్నయెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజులలోపుగా లిఖిత పూర్వక ఆధారములతో తెలియ పరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆదర్శిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములుగానీ, చట్టపరంగా బైండు చేయ జాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.జి., పిడుగురాళ్ళ సబురి॥ వారి యిలాకా రాజుపాలెం మండలం, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ, రాజుపాలెం గ్రామ డి.నెం. 36రులోని పాత అసెస్‌మెంటు నెం. 364రు, డోరు నెం 2-494రు, కొత్త అసిస్మెంటు నెం. 200664000361రు గల 314.6 చ॥గ॥లు స్థలమునున్నూ, ఇందలి నిర్మాణం చేసిన 1224 చ॥అ॥ల ఆర్.సి.సి కప్పుగల డాబా ఇల్లుకు హద్దులు :

తూర్పు : కోనూరు శ్రీనివాసరావు గారి స్థలం
దక్షిణం : చల్లా ఏసురత్నం గారి ఇల్లు
పడమర : ఈ దిశ గ్రామ పంచాయతీ వారి బజారు
ఉత్తరం : బత్తుల విజయ భాస్కర్ గారి ఇల్లు

V(G) VIJAYA, Advocates
Flat No. 104, Ground Floor, Shree Ganesh Enclave, Dondaparthi, Near Yerukamamba Temple, VSP-530016
Cell : 9848282374, 8106523333, 9848286374

ప్రకటన

నా క్లయింటు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం, రిప్రజెంటెండ్ బై మేనేజర్ వారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని సుద్దపల్లి మధు ఉరఫ్ మధుబాబు గారి కుమారుడు సుద్దపల్లి గాంధీ గారు ది చల్లా విజయరాజు గారి భార్య కృష్ణవేణి గారు ది. 29-09-2025న గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 13648/2025రుగా రిజిష్టర్ కాబడిన హక్కు విడుదల దస్తావేజు రీత్యా దఖలు పొందిన షెడ్యూలు ఆస్థిని సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

ఇట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని సుద్దపల్లి మధు ఉరఫ్ మధుబాబు గారి కుమారుడు సుద్దపల్లి గాంధీగారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరి ఏ విధమయిన అభ్యంతరములు గాని ఉన్నయెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజులలోపుగా లిఖిత పూర్వక ఆధారములతో తెలియ పరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆదర్శిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములుగానీ, చట్టపరంగా బైండు చేయ జాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : గుంటూరు డి.గుంటూరు సబురి॥ యిలాకా గుంటూరు కొత్త మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, బొంతపాడు, ఏటుకూడ గ్రామం తాలూకా డి.నెం.305/ఎం రు మింజుమలె మనకు కలిగిన చ॥గ॥194.1లు స్థలం, యిందలి మునిసిపల్ అసిస్మెంటు నెం. 1021143429 రు, డోరు నెం. 8-104/4రు గల ఆర్.సి.సి. డాబా యిల్లునకు హద్దులు :

తూర్పు : మున్సిపల్ రోడ్డు హద్దు అ.38 అం.2లు
దక్షిణం : మున్సిపల్ రోడ్డు హద్దు అ.45 అం.1లు
పడమర : అ.6లు వెడల్పు గల జాయింటు నడవ స్థలం హద్దు. అ. 38 అం.2లు
ఉత్తరం : వలేటి శేషయ్య గారి ఆస్థి హద్దు అ.46 అం.4లు

V(G) VIJAYA, Advocates
Flat No. 104, Ground Floor, Shree Ganesh Enclave, Dondaparthi, Near Yerukamamba Temple, VSP-530016
Cell : 9848282374, 8106523333, 9848286374

391 రోజులుగా దీక్షలు చేస్తున్న సిమెంట్ కార్మికులు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిలు కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 391 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్, బూరగ అంకయ్య, సూర్యప్రకాష్, షైక్ సుభాని, తుపాకుల నాగేశ్వరావు, వై సాంబశివరావు, డి నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో వెంకటరమణ, ‘దేవరాజు, రావూరి ఇశ్రాయిల్, ఎలాగపాటి యహషువా, మల్లె గురవయ్య కూర్చున్నారు. కార్యక్రమం లో మహిళలు సువర్ణకుమారి, ఎం శారదా, వి లక్ష్మి, శారమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు స్టీవెన్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించుకుని మానవత్వం చూపాలని, సమస్యను పరిష్కరించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

వైసిపి కార్యకర్తపై జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి- తాడేపల్లి

వైసీపీ కి చెందిన బంగార్రాజు అనే వ్యక్తి సోషల్ మీడియా లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత పోస్టు చేశాడంటూ జనసేన నాయకులు సోమవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇప్పటంలో ఇండ్ల నాగేశ్వరమ్మ ను పరామర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో వక్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన బంగార్రాజు పై కఠిన చర్యలుతీసుకోవాలని ఆ పార్టీ నేతలు కోరారు. జనసేన నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగార్రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ వీరేంద్రబాబు తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు :: తెనాలి
ఎస్.ఓ.పి.నెం.263/2025

1. నూతలపాటి ధనలక్ష్మి
2. నూతలపాటి రామకృష్ణ .... పిటిషనర్స్

ఎదిరి

నిల్ .... రెస్పాండెంట్స్

పై నెంబరు ఎస్.ఓ పి. పిటిషన్లో పిటిషనర్స్ అయిన నా క్లయింట్లు గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, దుగ్గిరాల గ్రామ వాస్తవ్యులు నూతలపాటి ధనలక్ష్మి భర్త (లేటు) నూతలపాటి నాగేశ్వరరావు, నూతలపాటి రామకృష్ణ తండ్రి (లేటు) నూతలపాటి నాగేశ్వరరావులు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

పైన తెలిపిన పిటిషనర్స్ దావా నెం.539/2025లో ప్లెయింటిఫ్స్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి కోర్టు నందు ఫైల్ చేసియున్నారు. సదరు దావాలో రావాల్సిన బాకీ నిమిత్తం దావా మొదటి ప్రోనోట్ అసలు వడ్డీతో కలిపి రూ. 5,98,733/- లు (అక్షరాల ఐదు లక్షల తొంబది ఎనిమిది వేల ఏడు వందల ముప్పదిమూడు రూపాయలు) మరియు ఆ దావాలో రెండవ ప్రోనోట్ అసలు వడ్డీతో కలిపి రూ. 6,84,266/-లు (అక్షరాల ఆరు లక్షల ఎనబది నాలుగు వేల రెండు వందల ఆరవై ఆరు రూపాయలు) మొత్తం రూ. 12,82,999/-లు (అక్షరాల పన్నెండు లక్షల ఎనబది రెండు వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయలు). దావాలోని ఎంటైర్ అమౌంట్, ఆ ప్రోనోట్లు తాలుకూ నగదు నర్రా రామమోహనరావు గారు పైన తెలిపిన ఎస్.ఓ.పి.లోని ఫస్ట్ పిటిషనర్ భర్త మరియు రెండవ పిటిషనర్ తండ్రి గారు అయిన నూతలపాటి నాగేశ్వరరావు గారి వద్ద అప్పుగా తీసుకునియున్నారు. ఆ బాకీ నిమిత్తం పిటిషనర్స్ ఆ రెండు ప్రోనోట్ల బాకీ రికవరీ కోసం నర్రా రామమోహనరావు వారసుల మీద ఓ.ఎస్.నెం. 539/2025 ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. నూతలపాటి నాగేశ్వరరావు గారు మరణించినందున వారి వారసులైన నా క్లయింట్లు నూతలపాటి ధనలక్ష్మి, నూతలపాటి రామకృష్ణ వారి పేరు మీద సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు పైన చెప్పిన ఎస్.ఓ.పి. 263/2025గా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో పిటిషన్ తెనాలి నందు దాఖలు చేసియున్నారు. ఇందుమూలముగా ఎవరికైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు వగైరాలు ఉన్న యెడల ది. 23-01-2026న ఉదయం 10-30 గంటలకు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, తెనాలి నందు మీరు గాని మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా : 23-01-2026
తెనాలి

ఎస్.టి.ప్రసాద్,
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ : 7207662123

ప్రకటన

ఇందుమూలంగా గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామ వాస్తవ్యులు జూకూరు బాలయ్య గారి భార్య జూకూరు జయశ్రీ గారి తరుపున తెలియ జేయునది ఏమనగా.. ఆమె తాతగారైన తులాబందుల చిన్న బ్రాహ్మణయ్య గారి వీలునామా ది. 12-8-1969 ద్వారా సంక్రమించిన 0.36 ఎకరాల విస్తీర్ణము గల పొలము సర్వే నెం.34-3 (పట్టా దాఖాలా 997డి, నెం.24) వడ్డేశ్వరం, మరియు తల్లిగారైన తులాబందుల వీరరాఘవమ్మ గారి ది.13-10-1984 వీలునామా ద్వారా సంక్రమించిన పొలము 0.68 యకరములు సర్వే నెం.34-3 (పట్టా దాఖలా 997.డి.నెం.25) మరియు 0.75 యకర ములు, సర్వే నెం. 34-3 (పట్టా దాఖలా 997 డి.నెం.31)

ఈ పైన ఉదహరించిన ఆస్తులు మొత్తము 1.79 యకరములు ఆమె తాతగారు ది. 04-03-1970న మరియు ఆమె తల్లిగారు ది. 05-10-2021 పరమ పదించిన నాటి నుండి సదరు ఆస్తి మా క్లయింటుకు సర్వ హక్కులతో సంక్రమించి వున్నదని ఈప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు ఆస్తి మా క్లయింటుకు చెందుట ఎవరికైనా ఏమైనా అభ్యంతర ములు వున్న యెడల ఈప్రకటన తేదీ నుండి 7 రోజులలో ఈ క్రింద వారికి తెలుపగలరు. గడువు పిదప వచ్చిన అభ్యంతరములు స్వీకరించ బడవు.

షెడ్యూలు : గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామం సర్వే నెం. 34-3 లో గల 1.79 యకరముల భూమికి హద్దులు :

తూర్పు : రైల్వే వారి తాలూకు భూమి,
దక్షిణం : కత్తక మల్లిఖార్జునరావు పొలం,
పడమర : కత్తిక చౌదరయ్యగార్ల పొలం,
ఉత్తరం : ఇతరుల నివేశ స్తలములు.

ఇట్లు
కెత్తె పూర్ణచంద్రరావు, అడ్వకేట్,
ఫ్లాట్ నెం. 503, యస్.యస్.రెసిడెన్సీ, శాంతినగర్, మాసాబ్‌ట్యాంకు, హైదరాబాద్ - 5000028,
సెల్ నెం. 98492 77808

NOTICE
IN THE COURT OF THE III rd ADDL.DIST.JUDGE:: GUNTUR
E.A.No.210/2022 in E.P.No.1604/2018 in O.S.No.183/2014

Between:
Meerampalli Krishna
....Third Party / Petitioner
And
Gali Bharathi Vijayalakshmi Devi & Others
.... Respondents

To,
R-5: Gali Gopi Chand, S/o. late Samba Siva Rao, R/o.Door No.12-21-43, Prakash Nagar, Narasaraopet, Palnadu Dist

పై నెంబరు ఇ.ఎ.పిటీషనులో 5వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ది.07-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:07-01-2026

కోటంరాజు హనుమత్ వెంకట శివ కుమార్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు

నోటీసు

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.పి. నెం.42/2024

బిట్‌వీన్: Balabadra Venkateswarlu ... పిటిషనర్స్

ఎదిరి

Ramakoti Chinni And Others ... రెస్పాండెంట్స్

To:
R20 Somisetty Satish Kumar, S/oYedukondalu, D.No.24-11-1, Velaga Chettu Road, R agraharam main Road, Guntur, Cell No: 98481122661..

పై నెంబరు ఇన్‌సాల్వెంట్ పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటిసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 09-01-2026వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది.09-01-2026

వి. శ్రీనివాస్,
పిటిషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9704662630

నోటీసు

మహారాజశ్రీ తెనాలి XI వ అడిషనల్ డిస్టిక్ జడ్జివారి కోర్టులో
ఎమ్.వి.ఓ.పి. నెం.16/2024

బిట్‌వీన్:
దాసరి ప్రమోద్, తండ్రి: సుధాకర్ కఠెవరం గ్రామము మరియు వగైరా ... పిటిషనర్స్

ఎదిరి

దండు శ్రీనివాసరావు వగైరాలు ... రెస్పాండెంట్స్

To:
R2 మురుగేష్ ప్రవీణ్ కుమార్ తండ్రి మురుగేష్ బాలాజీ డోర్ నెం.7-11-123, గంగానమ్మ పేట, తెనాలి, గుంటూరు జిల్లా

పై నెంబరు పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటిసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 09-01-2026వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది.09-01-2026

ఎమ్.రూపస్ లెనిన్ వర్మ,
పిటిషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.8309692849

సిఐటియు మహాసభ జయప్రదం కోసం కార్మిక ప్రదర్శన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సిఐటియు అఖిల భారత మహాసభలు ఈనెల 31వ తేదీ నుండి వచ్చేనెల 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా స్థానిక బంగ్లా సెంటర్ నుండి మార్కెట్ యార్డు, ఓవర్ బ్రిడ్జి వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బల్ల రిక్షాలు, బైకులతో ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగ సభలో సిఐటియు మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు, కర్షకులకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తోందని, దీనిలో భాగంగానే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారని చెప్పారు. పంటలకు మద్దతు ధర దక్కక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం సిగ్గుచేటని, దీనిపై కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసిపి నోరు మెదపకపోవడం అన్యాయమని విమర్శించారు. ఈ విధానాలపై కార్మిక, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని, ఇందులో భాగంగా విశాఖలో సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని, 4న జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ బాబు, కొమ్ము పుల్లయ్య, కనకయ్య, భిక్షాలు, సత్యాల ప్రభాకర్, రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాండ్రగుంట తిరుపతిరావు, గుంటి నాగేశ్వరరావు, కొమర గురవయ్య, సివిల్ సప్లయీస్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దిరాల నాగేశ్వరరావు, తుమ్మల వెంకయ్య, సంపతి వెంకటేశ్వర్లు, సన్నమిల్లి వర్కర్స్ దిద్దుల హరిబాబు, నల్లగొండ భాస్కరరావు పాల్గొన్నారు.

రూ 40.70 లక్షల ఎరువులు సీజ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో పలు ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖాధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. సాయికృష్ణ ఫర్టిలైజర్స్ నిర్వహిస్తున్న 5 స్టోరేజ్ పాయింట్లలో ఎరువులను పరిశీలించారు. సరైన రికార్డులు లేవని, ఎరువుల నిల్వలలో వ్యత్యాసం ఉందని, రూ.40.70 లక్షల విలువ చేసే 150 టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీకృష్ణ తెలిపారు. దుకాణ యజమానిపై ఎరువుల నిబంధన చట్టం ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో వ్యవసాయ అధికారులు కె. వెంకటరావు, ఐ.శాంతి ఏఇఓ కె.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాచర్ల నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో తహశీల్దార్లకు కాంగ్రెస్ పార్టీ సోమవారం వినతు లిచ్చింది. ఈ చట్టాన్ని కాపాడుకోవడం కోసం గ్రామ గ్రామాన ఉద్యమాల చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి చెప్పారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కారంపూడి, రెంటచింతల, దుర్గి, మాచర్ల పట్టణ అధ్యక్షులు రాజారావు మాస్టారు, దొడ్డా శ్రీనివాసరావు, చీమటా వెంకటేశ్వర్లు, కొమ్ము కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఖోఖో జాతీయ స్థాయి పోటీలకు నబి రసూల్

ప్రజాశక్తి - నకరికల్లు

జాతీయ స్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు స్థానిక వంగా వెంకటరెడ్డి జెడ్‌పి పాఠశాల విద్యార్థి షేక్ నబి రసూల్ ఎంపికైనట్లు పిఇటి జి.ఝాన్సీరాణి సోమవారం తెలిపారు. ప్రకాశం జిల్లా జె.పంగలూరులో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నబీ రసూల్ అత్యంత ప్రతిభను కనబరచడంతో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడని, ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు బెంగళూరులో జరిగే జాతీయ పోటీలకు నబి రసూల్ హాజరవుతారని చెప్పారు. క్రీడాకారుణ్ణి హెచ్‌ఎం శ్రీనివాసరావు, పిఇటి పి.రాజా, విద్యా కమిటీ ఛైర్మన్ కె.మల్లికార్జునరావు అభినందించారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్‌లు

కలెక్టరేట్‌లో ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రెవెన్యూ సమస్యలను పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు దోహదం చేస్తాయని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్‌ను కలెక్టర్ సోమవారం ప్రారంభించి పని తీరును పరిశీలించారు. కలెక్టరేట్‌లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగం, 22-ఎ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్ సవరింపు సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర్ణం వ్యత్యాసం, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ సంబంధిత సమస్యలకు సంబంధిత విభాగాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18న కలెక్టర్లతో సిఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటును చెప్పారని, అందులో భాగంగానే వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో ఎక్కువగా భూసంబంధ సమస్యలు ఉంటున్నాయని, వాటన్నిటికీ రెవెన్యూ క్లినిక్ ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

ఏకాధి సిల్వర్ జువెలర్స్‌ను ప్రారంభించిన నిధి అగర్వాల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్డులోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదురు నూతనంగా ఏర్పాటు చేసిన ఏకాధి సిల్వర్ జువెలర్స్ షోరూంను ప్రముఖ నటి నిధి అగర్వాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకాధి సిల్వర్ జువెలర్స్ 6వ షోరూంను నరసరావుపేటలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభాస్‌తో కలిసి తాను నటించిన రాజాసాబ్ సినిమా సంక్రాంతికి విడుదల కానుందని, అందరూ ఆదరించాలని కోరారు. షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నిర్వాహకులను అభినందించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, ఎన్ఇసి కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, పుడా మాజీ ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ప్రముఖ వ్యాపారులు పాల్గొన్నారు.

పల్నాడు విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి ఎంఎంఎం విద్యా సంస్థల ఛైర్మన్ రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ట్రస్ట్ ఛైర్మన్ గుంటూరు విజయ్ కుమార్‌కు చెక్కును అందజేస్తున్న రామశేషగిరిరావు

నరసరావుపేట పట్టణంలో నిర్మితమవుతున్న పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ భవనానికి ఎంఎంఎం విద్యా సంస్థల ఛైర్మన్ రామశేషగిరిరావు రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ మేరకు చెక్కును విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఛైర్మన్ గుంటూరు విజయ్‌కుమార్‌కు నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామంలోని కళాశాలలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రామశేఖగిరిరావు మాట్లాడుతూ ప్రజల్లో అభ్యుదయ భావాలు నిపడంతో పాటు దేశ సంస్కృతి సంప్రదాయాలు, కళలు, విలువలు కాపాడేందుకు పల్నాడు విజ్ఞాన కేంద్రం కృషి చేస్తోందని అన్నారు. కరోనా సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని విజ్ఞాన కేంద్రాల్లో ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు, ఆహారం అందజేశారని గుర్తు చేశారు. రామశేషగిరిరావుకు విజ్ఞాన కేంద్రం బాధ్యులు డి.శివకుమారి, ఎస్.ఆంజనేయ నాయక్, షేక్ సిలార్ మసూద్, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మహిళల కబడ్డీ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణం పాలపాడు రోడ్డులోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల కబడ్డీ ఎంపికలను మంగళవారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి తేజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు 75 కిలోల లోపు బరువుండాలని, ఆధార్ కార్డును తప్పకుండా తీసుకురావాలని చెప్పారు. ఎంపికైన వారు వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

యథేచ్ఛగా తవ్వకాలు.. పట్టించుకునేదెవరు?

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులో మట్టి మైనింగ్ మాఫియా దెబ్బకు కొండలు, గుట్టలు కరిగిపోతున్నాయి. అనుమతులు లేకుండానే రేయింబవళ్లు విచ్చలవిడిగా తవ్వుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదని, అక్రమార్కులకు ప్రజా ప్రతినిధులు, అధికారుల అండతో దండిగా ఉందనే విమర్శలు వస్తున్నాయి. ఎవరైనా దీనిపై పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారి గురించిన సమాచారం మైనింగ్ మాఫియాకు ప్రభుత్వ సిబ్బంది నుండే వెళ్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి నకరికల్లులోని పాతూరులో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో మట్టి తవ్వకాలు ప్రారంభించారు. 12 ట్రాక్టర్ల ద్వారా సుమారు 300 వందల ట్రిప్పులు మట్టి తవ్వకాలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా త్రిపురాపురం కొండపై మైనింగ్ అనుమతులు ఒకచోట తీసుకోని మరోచోట తవ్వకాలు చేస్తున్నారనే సమాచారంతో మైనింగ్, రెవెన్యూ శాఖాధికారులు ఆ ప్రాంతాన్ని సోమవారం పరిశీలించినా దానికి సంబంధించి వివరాలేమీ చెప్పకుండా, చర్యలేమీ లేకుండానే వెనుదిరిగారు. అనంతరం తవ్వకాలు యథావిధిగా జరుతుతూనే ఉన్నాయి. అధికారులకు తాము ముడుపులు ఇస్తున్నట్లు అక్రమార్కులు బహిరంగంగానే చెబుతున్నారని, జిల్లా అధికారులైనా స్పందించి అక్రమ త్వకాలను నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశ్రామిక కారిడార్ పేరుతో చినకాకానిలో

వక్ఫ్ భూములను సేకరించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

మంగళగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో నాయకుల డిమాండ్

ధర్నాలో మాట్లాడుతున్న పాశం రామారావు

డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

వక్ఫ్‌భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో చిన్న కాకాని రెవెన్యూ పరిధిలోని వక్ఫ్‌భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో ప్రభుత్వం సేకరించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ధర్నా అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు, ఎంటిఎంసి అడిషనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ముస్లిముల అభ్యున్నతికి, సంక్షేమం కోసం వినియోగించాల్సిన వక్ఫ్‌భూముల్ని పారిశ్రామిక కారిడార్ పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్ట పెట్టడానికి ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. చినకాకాని పరిధిలో గల భూములు మూడు పంటలు పండుతున్నాయని అన్నారు. 70 సంవత్సరాల నుండి వక్ఫ్‌బోర్డు పరిధిలో ఉందని, అప్పటినుండి 100 మంది పేద రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈ భూముల్లో బోర్లు ఏర్పాటు చేసుకోవడం, సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని రైతులు మూడు పంటలు పండించుకుంటున్నారని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుకు అతి దగ్గరగా ఉన్న ఈ భూములపై పారిశ్రామికవేతల కన్ను పడిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉంటుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ప్రకటించిన ఆచరణలో ప్రభుత్వం చర్యలు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. మంగళగిరి ప్రాంతంలో నిరుపేదలైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి మంత్రి నారా లోకేష్ భూములు లేవని చెప్పడం జరిగిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు భూములు అప్పగించడానికి మాత్రం వక్ఫ్‌భూములను ప్రభుత్వం తీసుకోవడం అన్యాయమని అన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ప్రభుత్వ అవసరాలు, పారిశ్రామిక అవసరాలకు సేకరించేటప్పుడు ప్రాధాన్యత క్రమంలో బీడు భూములుగా ఉన్న వాటిని సేకరించాలనే నిబంధనకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. వక్ఫ్‌బోర్డుకు కేటాయించిన భూములు విక్రయించడానికి, కొనడానికి సేకరించడానికి చట్టం అంగీకరించదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌చట్టంలో తెచ్చిన మార్పులను ఆధారం చేసుకుని ఈ చర్యకు పాల్పడడం అన్యాయం అని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు కారిడార్ పేరుతో భూములను ఇవ్వడానికి రాజధాని ప్రాంతంలో వేల ఎకరాలు భూములు ఉన్నాయని అన్నారు. ఆ భూములను ఇవ్వకుండా ఈ భూములను తీసుకోవడం ఏమిటన్నారు. ఇళ్ల స్థలాలు కావాలని నాలుగు నెలల క్రితం పోరాటం చేసి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంతవరకు పరిశీలించలేదని విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివ శంకర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రైతులు ఈ భూములను సాగు చేసుకుంటున్నారని, దీనివలన రైతులకు జీవనోపాధి పోతుందని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోనూ, ఇతర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల లేని ముస్లిం పేదలు పెద్ద సంఖ్యలో ఉన్నారని, అవసరం అయితే వారికి ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలన్నారు. సిపిఎం మంగళగిరి మండలం రూరల్ కార్యదర్శి యు దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేశ్వర్లు, నాయకులు జెవి రాఘవులు, డి వెంకటరెడ్డి, బి కోటేశ్వరి, సిపిఎం మంగళగిరి పట్టణ, రూరల్ కార్యదర్శులు వివి జవహర్లాల్, పి కృష్ణ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, సిపిఎం మండల నాయకురాలు సింహాద్రి సుమ, వి భారతి, టి ప్రసాద్ రెడ్డి, జి బాబు వరప్రసాద్, సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎస్ కోటేశ్వరావు, బి సత్యమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణను అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

తహశీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ ధ్రువీకరణ పై సిఎం ప్రశంస

ప్రజాశక్తి తెనాలి

తెనాలి తహశీల్దార్ కెవి గోపాలకృష్ణను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అభినంది ంచారు. తహశీల్దార్ కార్యాల యానికి ఐఎస్ఓ ధ్రువీకరణ వచ్చిన విషయాన్ని తెలుసు కున్న ఆయన ప్రత్యేకంగా తాసిల్దారును క్యాంప్ కార్యాలయానికి పిలిపించి అభినందించారు. రెవెన్యూ శాఖలో అరుదైన రికార్డును గోపాలకృష్ణ నెలకొల్పారని, ఇరు తెలుగు రాష్ట్రాలలో ఏ ప్రభుత్వ కార్యాలయానికి లేని ఘనత తెనాలి తహసిల్దార్ కార్యాలయం సాధించటం అభినందనీయమని ప్రశంసించినట్లు తహశీల్దార్ వెల్లడించారు. ఇటీవల తహశీల్దార్ కార్యాలయాన్ని దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా ఆధునీకరించి రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా పునఃప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి మనోహర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ సమక్షంలో ఐఎస్ఓ ప్రతినిధి బృందం తహశీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేట్ ను అందించిన సంగతి విదితమే. కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ఎంతోకాలంగా తెనాలిలో నివాసముంటున్న గిరిజన కుటుంబాలకు మౌలిక వసతులు కల్పించకపోవడం శోచనీయమని సిపిఎం తెనాలి కమిటి కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎండివొకు వినతి పత్రం సమర్పించారు. బాబు ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ఎడ్ల లింగయ్య కాలనీలో ఎన్నో ఏళ్లుగా ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి వాటిని విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న సుమారు 30 కుటుంబాలు నిలువునీడ లేక ఇబ్బందులకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వారి దుస్థితిని గమనించి సరైన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శెట్టి అంకయ్య కోటగిరి నరసింహ, కొమరగిరి చిన్న వెంకయ్య, షేక్ జానీ భాష, మునెమ్మ, సూరమ్మ, సీమ కీర్తి, హిమబిందు, పొన్నూరు శేషమ్మ, వై లక్ష్మీ, వై ప్రేమకుమారి, కత్తి నరసింహ, కె వెంకటేష్, ఈగ పోలమ్మ, వై సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండిఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

హ్యాండ్ ఎక్సరే పై జిజిహెచ్‌లో శిక్షణ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం హ్యాండ్ ఎక్సరే ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా గుంటూరు డిస్ట్రిక్ట్ టిబి కంట్రోల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస పాల్గొన్నారు. హ్యాండ్ ఎక్సరే ట్రైనర్ సాయి మాట్లాడుతూ హ్యాండిల్ ఎక్స్ రేని గ్రామాలలోకి కూడా తీసుకుని వెళ్లి క్షయ వ్యాధి అనుమానిత ప్రజలకు కూడా ఎక్స్‌రే తీయవచ్చునని, ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ద్వారా వారికి టీబి ఉందో లేదో గుర్తించవచ్చని చెప్పారు. క్షయ వ్యాధి ఉన్నట్లయితే వారికి మందులు వాడటం ద్వారా క్షయ వ్యాధిని అంతం చేయ వచ్చని, క్షయను అంతం చేయటంలో ఈ హ్యాండిల్ ఎక్స్‌రే బాగా దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్స్, ల్యాబ్ సూపర్వైజర్స్ , ట్రీట్మెంట్ సూపర్వైజర్స్, టీబీ హెల్త్ విజిటర్స్, ప్రైవేట్ పబ్లిక్ కోఆర్డినేటర్ వి రాజశేఖరం, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సౌజన్య , డాట్ ప్లస్ సూపర్వైజర్, డి హెచ్ ఎక్స్ రే టెక్నీషియన్ అనిల్ పాల్గొన్నారు.


ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే ప్రవీణ్, జాన్‌సైదా

సిఎంను కలిసిన సైదా, ప్రవీణ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జాన్ సైదా సోమవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్‌తో కలిసి సిఎంతో పలు అంశాలపై చర్చించారు. జిల్లా అధ్యక్షులుగా నియమించి నందుకు చంద్రబాబుకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా జాన్ సైదాకు సూచించారు.

4న కార్మికులు విశాఖకు తరలిరండి : సిఐటియు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

చలో విశాఖపట్నం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

కార్మిక హక్కులను కలుస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణ్ అన్నారు. సోమవారం ప్రత్తిపాడు నియోజక వర్గ పరిధిలోని వట్టిచెరుకూరు మండల కేంద్రంలో సోమవారం వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ చలో విశాఖపట్నం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాల ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు ఈ నెల 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగనున్న సందర్భంగా చివరి రోజు 4వ తేదీ కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానాలను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వివరించారు. ఎనిమిది గంటల పని విధానం మార్పు చేసి 13 గంటలు పెంచడం సిఐటియు వ్యతిరేకిస్తుందని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తుంటే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. స్కీం వర్కర్లకు పెరిగిన ధరలు కనుగొనంగా వేతనాలు పెంచాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల కార్మికులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించనున్నామని చెప్పారు. విశాఖపట్నం మహానగరంలో జరుగు కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి. నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె.పద్మ, సిఐటియు మహిళా నేతలు నవనీతం, వి. ధనలక్ష్మి, ఎన్.నవరత్నమణ పాల్గొన్నారు.

ఎం.బుక్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

తాడేపల్లి ఎం బుక్ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి పరిష్కరించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. తాడేపల్లి ఎం బుక్ కార్మికులకు నైట్ డ్యూటీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్ష సోమవారం నాటికి 11 రోజు చేరింది. దీక్షా శిబిరాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, సిఐటియు రాజధాని కమిటీ అధ్యక్షులు ఎం రవిలు సందర్శించి మద్దతు తెలియజేసి మాట్లాడారు. 11 రోజులుగా ఎం బుక్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్ష చేస్తున్నప్పటికీ అధికారులు, మంత్రి నారా లోకేష్ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనను తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. ఇంకా సిఐటియు నాయకులు ఎం భాగ్యరాజు, కెవిపిఎస్ నాయకులు వై కమలాకర్, ఎస్ కోటేశ్వరావులు సందర్శించి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు, జయమ్మ, కనకదుర్గ, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

క్విజ్‌లో పల్నాడుకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి షేక్ మొహమ్మద్ ముస్తాక్ (8వ తరగతి) పల్నాడు టీం రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడవల్లి హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలో ఈనెల 27న జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 37,500 మంది విద్యార్థులు పాల్గొనగా పల్నాడు జిల్లా నుంచి రెండు టీములు ప్రాతి నిధ్యం వహించగా, ముస్తాక్ టీం ప్రథమ స్థానం దక్కిం చుకుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ముస్తాక్‌ను ప్రధానోపాధ్యాయులు వై.హనుమంతరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోట సుదర్శన్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు, వీరగంధం ధనుంజయ రావు తదితరులు అభినందించారు.

తహశీల్దార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

తాహశీల్దార్‌గా వరకుమార్

ప్రజాశక్తి - మాచర్ల

దుర్గి నూతన తహశీల్దార్‌గా డి.వి.బి.వరకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన జి.కరుణకుమార్ బదిలీపై వెళ్ళటంతో ఆయన స్థానంలో వరకుమార్ బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఆర్ఐ యోబు, సీనియర్ అసిస్టెంట్ నిమ్మల శ్రీనివాసరావు, వీఆర్వోలు వి.పద్మ, గోపాల్ రెడ్డి, వైవి.మూర్తి, కుమారస్వామి, శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.కోటేశ్వరరావు, ఎస్.కోటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

అనధికార లేఅవుట్‌లను క్రమబద్ధీకరించుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు 985-2025 వరకు ఉన్న అనధికార లే అవుట్లు, అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని కమిషనర్ వేణుబాబు సోమవారం తెలిపారు. పట్టణంలో అనధికార లే అవుట్లు ఉన్న భవనాలను, భవన యజమానులు ఈ స్కీం ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. లేని యెడల ప్రభుత్వం తీసుకొను కఠిన చర్యలకు బాధ్యులు అవుతారని తెలిపారు. మాచర్ల పట్టణంలో సుమారు 13 అనధికార లే అవుట్లు ఉన్నాయని, 1100 భవనాలు అనధికారికంగా నిర్మితమయ్యాయని తెలిపారు. వీరందరికీ బిఆర్ఎస్ , ఎల్ఆర్ఎస్‌ల ద్వారా క్రమబద్ధికరించుకోవాలని నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

ఆలిండియా బేస్ బాల్ పోటీలకు ధనలక్ష్మి కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి-ఈపూరు

ఈనెల 27 నుండి 28వ తేది వరకు చౌడవరం చిప్స్ కాలేజ్ ఆధ్వర్యంలో జరిగిన అంతర కళాశాలల పురుషుల బేస్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు.ఎంపికైన జట్టు జనవరిలో మహారాష్ట్ర సావిత్రిబాయి పూలే యూనివర్సిటీలో జరిగే ఆలిండియా బేస్ బాల్ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినిని కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు,డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు అభినందించారు.

బుచ్చిపాపన్నపాలెంలో మౌలిక సదుపాయాలు కల్పించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని, టిడిపి శ్రేణులు పట్టణంలో చేస్తున్న అరాచక చర్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బుచ్చిపాపన్నపాలెం తన స్వగ్రామం కావడం వైసిపి అనుకూలంగా ఉండడం వంటి కారణాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి గ్రామంలో కనీస మౌలిక వసతులు కల్పించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గ్రామ సమస్యలపై, పంచాయతీ సెక్రటరీ వ్యవహార శైలిపై గతంలో ఫిర్యాదు చేయగా విచారణకు ఆదేశించారన్నారు. డిపిఓ ఒక విచారణ అధికారిని నియమిస్తే విచారణకు సహకరించడం లేదన్నారు. రికార్డులు పోయాయని పోలీస్ స్టేషన్లో కేసు కూడా పెట్టానని చెబుతున్నాడని పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే ఎటువంటి కేసు దాఖలు కాలేదన్నారు. గ్రామంలో వీధి దీపాలకు, పారిశుధ్య కార్యక్రమాలకు రూ 1 లక్ష సొంత నిధులు ఖర్చు పెట్టానన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే సదరు పంచాయతీ కార్యదర్శి తీరుపై విచారణకు జిల్లా పంచాయతీ అధికారిని

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ఆదేశించారు.

రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న టిడిపి శ్రేణులు...

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఉన్న దిమ్మెలకు టిడిపి శ్రేణులు గోడ ప్రతులు అంటించడం, ఫ్లెక్సీలు కట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. తమ ఫిర్యాదుపై ఎస్.పి స్పందించారని ఇటువంటి ఘటనలపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించాం న్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కార్యదర్శి షేక్.ఖరిముల్లా, నాయకులు కనక పుల్లారెడ్డి, రొంపిచర్ల మండల అధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి, నాయకులు పచ్చవ రవీంద్ర బాబు బుచ్చిపాపన్నపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి క్లబ్ అవార్డ్స్ నైట్ ప్రోగ్రాం

సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్(768) చిలకలూరిపేట తరపున అవార్డ్స్ నైట్ ప్రోగ్రాం క్లబ్ అధ్యక్షులు అయితా వెంకటప్రసాద్ సారథ్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కజ్జాయం విజయలక్ష్మి, గౌరవ అతిథి వాసవి జిల్లా గవర్నర్ మునగాల చిరంజీవి, ఆత్మీయ అతిథి కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో 2025 సంవత్సరంలో 12 నెలలపాటు వాసవి క్లబ్ తరఫున 150కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందుకు గాను అధ్యక్షులు అయితా వెంకట ప్రసాద్ దంపతులను వాసవి క్లబ్ ఆఫీసర్లు సభ్యులు పట్టణ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొట్టి సుబ్బారావు, ఓబులశెట్టి మల్లికార్జునరావు, అన్నా కోటేశ్వరరావు, గ్రంధి రామకృష్ణ. కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం క్లబ్ కార్యదర్శి కొత్తమాసు పూర్ణచంద్రరావు, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, ప్రముఖ పిల్లల వైద్యులు సురేష్ కుమార్, ముప్వల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గి మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - దుర్గి

రైతులకు మేలైన సేవలు అందిస్తామని దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం దుర్గి మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, వైస్ చైర్మన్‌గా మునుగోటి సత్యనారాయణలు, కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ముటుకూరు నుండి ఊరేగింపు గా వచ్చి దుర్గిలోని బస్టాండ్ సెంటర్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింగా బ్రహ్మయ్య మాట్లాడుతూ యార్డ్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడి జగదీష్ రెడ్డి, ఏవో అమ్మిర్ రెడ్డి,

ప్రమాణ స్వీకారం చేస్తున్న లింగా బ్రహ్మయ్య

యార్డ్ సెక్రటరీ.కె, సత్యనారాయణ రెడ్డి, యార్డు కమిటీ సభ్యులు ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం(దాసు), యంపిపి యేచూరి సునీత సాయి శంకర్, కూటమి నాయకులు కుర్రి శివారెడ్డి, కేశవరెడ్డి ,గురువారెడ్డి, చప్పిడి రాము, పులి హరి, తోట కూర శ్రీనివాసరావు, కూని శెట్టి వెంకటేశ్వర్లు, లింగా పుల్లయ్య, లింగా సాంబశి వరావు, దొండపాటిచెన్నయ్య, సీతా రామయ్య. కుక్క మూడి ప్రసాద్, మాచర్ల మదార్, పేరువాల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి : ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు

సమావేశంలో పాల్గొన్న ఎంపి లావు శ్రీకృష్ణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

రైల్వే పనులు వేగవంతం చేయాలని, పెదకూరపాడులో పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు హాల్టు కల్పించాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ రైల్వే అధికారులతో చర్చించారు. సోమవారం గుంటూరులోని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కార్యాలయంలో రైల్వే ఉన్నతాధికారులతో వారు సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్ణ, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ రమేష్, ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు. పల్నాడు పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే అభివృద్ధి పనుల పురోగతిపై ఈ సమావేశంలో విస్త అతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా పిడుగురాళ్ల, వినుకొండ, సావల్యాపురం, సత్తెనపల్లి, పెదకూరపాడు వంటి స్టేషన్లలో కొనసాగుతున్న, పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల అభివృద్ధి పనులపై ఎంపీ అధికారుల నుండి వివరాలు తెలుసు కున్నారు. పనుల్లో జరుగుతున్న ఆలస్యాలకు గల కారణాలను అడిగి తెలుసుకొని, ప్రయాణికుల సౌకర్యార్థం పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

భూముల రీసర్వేపై అవగాహన సభలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలతో పాటు పలు గ్రామాలలో పాలువాయి, జెట్టిపాలెం గోలి గ్రామాలలో సోమవారం భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రీసర్వే గ్రామసభలు నిర్వహించారు. అందులో భాగంగా పాలువాయి గ్రామంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మేరీ కనకం మాట్లాడుతూ జనవరి 2 రీ సర్వే ప్రారంభం కానున్నదని, రీ సర్వే చేయడం వలన గతంలో జరిగిన పొరపాట్లు తప్పులు పునరావ అతం కాకుండా హద్దులకు సంబంధించి స్పష్టత ఏర్పడుతుందని వివాదాలు సమసిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటరమణ, ఆర్ఐ మన్‌మోహన్ ప్రసాద్, సర్వేయర్, వీఆర్వోలు రామకృష్ణ, నాసరరెడ్డి, మరియదాసు, శ్రీనివాస రావులతో పాటు టీడీపీకి చెందిన మాజీ ఎంపీపీ ఎస్. నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, శౌర్రెడ్డి, బి.రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలి

ప్రజాశక్తి - అమరావతి

ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు పర్యటన లో భాగంగా అమరావతి మండలం మల్లాది గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. సచివాలయంలోని ప్రతి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల తో మమేకమై వారి సమస్యల పరిష్కారం అయ్యేలా గౌరవప్రదంగా మాట్లాడాలన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా పనిచేయాలని సూచించారు.

స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

పట్టుదలతో శ్రమిస్తే మంచి ఫలితాలు

ప్రజాశక్తి-ఈపూరు

పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవరావు అన్నారు. మండలంలోని బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 36 మందికి యుటిఎఫ్ స్టడీ మెటీరియల్‌ను రాఘవరావు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయక పరీక్షలకు సిద్ధం కావాలన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మీనగ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రోటరీ క్లబ్ ద్వారా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.మురళి అన్నారు. సోమవారం విజయపురిసౌత్‌లో రోటరీ క్లబ్ సభ్యులు సమావేశం నిర్వహించారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.మురళి మురళి మాట్లాడుతూ త్వరలో రోటరీ క్లబ్ ద్వారా పేదలకు కుట్టు మిషన్ లు,ఉచిత కంటి వైద్య పరీక్షలు వంటి సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడమే రోటరీ క్లబ్ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జ్ఞాన మనోహర్, సెక్రటరీ గంజి వెంకటేశ్వర్లు,ట్రెజరర్ హరనాథ్ బాబా, బొల్లా వెంకటేశ్వర్లు, బొబ్బిలి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్యాంపస్ ఎంపికలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెయిన్టెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.సిఎల్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు 14 మంది పాల్గొనగా ఇద్దరు విద్యార్థులు నెట్వర్క్ అనలిస్ట్ ఉద్యోగాలు సాధించారని కృవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో బహుళజాతి కంపెనీలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న హెచ్.సి.ఎల్ వంటి దిగ్గజ సంస్థలో కీలకమైన బాధ్యతలకు ఎంపికవ్వడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

బేస్‌బాల్ పోటీల్లో ఎఎన్‌యు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఈనెల 27, 28 తేదీల్లో గుంటూరు చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్‌లో జరిగిన అంతర్ కళాశాలల పురుషుల బేస్‌బాల్ పోట్లీ ఏఎన్‌యు విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రొఫెసర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను అభినందించారు. పాల్‌కుమార్ మాట్లాడుతూ నిజ జీవితంలో కూడా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సూచించారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బేస్ బాల్ మెన్ టోర్నమెంట్ పోటీలకు వ్యాయామ కళాశాల నుండి ఎంపికైన ఎల్.గోపి, కె.కొండరాజు, జె.సురేంద్ర కుమార్‌ను అభినందించారు. వీరు పూణేలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ పరిశోధకులు వినోద్, అప్పలరాజు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

అధికధరలకు యూరియా అమ్మొద్దు

ప్రజాశక్తి - కొల్లిపర

అధిక ధరలకు యూరియా అమ్మినచో కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కొలిపర మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీలు నిర్వహించారు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా అవసరమై ఉన్నందున అధిక ధరలకు విక్రయించరాదని, అమ్మి నచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియ జేసినారు. డీలర్లు యూరియా స్టాక్ నిలువలను స్టాక్ బోర్డులో తెలపాలని సూచించారు.

జనవరి 3, 4 తేదీలలో వివిఐటియూలో హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో జనవరి 3, 4వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. సమావేశాలకు సంబంధించిన ప్రచార ప్రతులను వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్,వైస్ ఛాన్సలర్ ప్రో. కొడాలి రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మొవ్వా శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలకసభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, అచార్య నాగార్జున విశ్వవిద్యాలయ హిస్టరీ ప్రొఫెసర్ ఎస్.మురళీ మోహన్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కె.గిరిబాబు, వివిఐటియూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధం

ప్రజాశక్తి - కొల్లిపర

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే 6 గురిపై కేసులు నమోదు చేసినట్లు కొల్లిపర ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో కాలువకట్లపై రోడ్ల పక్కన మద్యం సేవించే వారి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి రోజు మండలంలోని అన్ని గ్రామాల్లో సాయంత్రం వేళల్లో పోలీస్ గస్తీ తిరుగుతుందని తెలిపారు.

రేపు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

ఒకరోజు ముందుగానే ఎన్ టి ఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీ నిర్వహించే కార్యక్రమం ఈసారి ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పెన్షన్ల పంపిణీకి సిబ్బంది అందరూ హాజరుకావాలన్నారు. పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు మండల స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.

రైతులకు పరిహారం చెల్లించి పనులు మొదలు పెట్టాలి

ఆర్డీవోను కలిసిన నల్లమడ రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్ పొడగింపునకు అవసరమైన భూసేకరణ నిమిత్తం కేటాయించిన నిధులు విడుదల చేసి, రైతులకు పరిహారం చెల్లించి, కాలువ పనులు మొదలు పెట్టాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, కార్యదర్శి యార్లగడ్డ అంకమ్మ చౌదరి, నాయకులు లావు అంకమ్మ చౌదరి డిమాండ్ చేశారు. సోమవారం గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజమోహనరావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను పొడిగించాలని 2019వ సంవత్సరంలో పరిపాలన అనుమతులు లభించాయని, తదనంతరం 2025 ఆగస్టు 27 వ తేదీన నోటిఫికేషన్ జారీ చేశారని, అందుకు అవసరమైన నిధులు కూడా కేటాయించారని తెలిపారు. కేటాయించిన నిధులు ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి రైతుల ఖాతాలలో జమ చేయకపోతే, నిధులు తిరిగి వెళ్లిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఆర్డీవో జోక్యం చేసుకొని భూసేకరణ అవార్డును ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లించి, భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగించబడేలా తగిన చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో శ్రీనివాసరావు స్పందిస్తూ నెల రోజులు లోపుగా ఈ విషయం మీద అధికారులను సమన్వయం చేసి, భూసేకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని రాజమోహన్‌రావు తెలిపారు.

ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నల్లమడ రైతు సంఘం నాయకులు

విజ్ఞానాన్ని వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న విజయభాస్కరరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థులలో దాగివున్న శాస్త్రీయ విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్ లో సైఫారి 2025 సైన్స్ ఫెయిర్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. సైన్స్ ఫెయిర్‌కు స్కూల్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.విజయ భాస్కరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఆవిష్కరించారు. విజయభాస్కరరావు మాట్లాడు తూ విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు తమ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే విధంగా శాస్త్రీయమైన ఆలోచనలతో ముందడుగు వేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. సైఫారి 2025 ఏర్పాటు చేసిన గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. యువ శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిచ్చే విధంగా తయారు చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శాస్త్రీయమైన, తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ మున్నంగి రమాదేవి, ప్రిన్సిపల్ సిహెచ్.దీనా కుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని వెనిగండ్ల, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు గ్రామాల్లోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రమణకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో యూరియా యొక్క నిల్వలు, వాటి అమ్మదల, ఇతర ఎరువుల లభ్యత గురించి తనిఖీ చేయునప్పుడు వెనిగండ్ల, గ్రామంలో రెండు దుకాణాలలో సరియైన అనుమతి పత్రాలు మరియు బిల్లులు లేకపోవటం వలన 4.35 మెట్రిట్టనుల ఎరువులను అమ్మకాలు నిలిపి వేశారు.ఈ ఎరువులు యొక్క విలువ 1,40,000 ఉంటుందని, మండలంలో ఎవరైనా అధిక రేట్లకు విక్రయించడం, సరైన పత్రాలు లేకుండా ఎరువులు అమ్మే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

తనిఖీలు చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారి రమణ కుమార్

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్‌పై అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మహిళలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ఉచితంగా ఐదువేల రూపాయలు విలువచేసే వ్యాక్సిన్ ను తాడేపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసేందుకు రోటరీ క్లబ్ నిర్వాహక సభ్యులు, వైద్యులు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి, వడ్డేశ్వరం, పెనుమాక గ్రామాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్, గీతాంజలి, విద్యాపీట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. డిసెంబర్ 31వ తేదీ లోపు బాలికలు చదివే తమ తమ పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కూచిపూడి మనోజ్ఞ సుధా హాస్పిటల్, డాక్టర్ వర్షిని ఆంధ్ర యూరాలజీ అండ్ గైనకాలజీ హాస్పిటల్ విజయవాడ, రొటేరియన్స్ ప్రెసిడెంట్ శెట్టి రామకృష్ణ, మున్నంగి వివేకానంద రెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, రమేష్, సుకుమార్ రెడ్డి, పలగాని శ్రీకాంత్, నగేష్, శ్రీలత, నవ్య, స్వాతి, చందన, తదితరులు పాల్గొన్నారు.

సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలి

ప్రజాశక్తి - కొల్లిపర

డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అనుమతి లేకుండా డిజేలు పేట్టవద్దని అని ఎస్ఐ ఎన్.సి. ప్రసాద్ తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరు మద్యం తాగి వాహనాలు నడప రాదని సూచించారు. రాత్రి 11 తర్వాత రోడ్ల మీద అనవసరంగా తిరగవద్దని డిసెంబర్ 31 రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిడిఓ శివ పార్వతి

ఎంఈఓ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతిపాడు నియోజక వర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సమగ్ర శిక్ష అభియాన్ నుండి రూ. 53 లక్షలతో నిర్మించనున్న మండల విద్యా వనరుల కేంద్రం భవనానికి సోమవారం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరాం ప్రసాద్, ఎంపీడీవో శివపార్వతి ఎంఈఓ లు రమాదేవి, లీలారాణిలు శంకుస్థాపన చేశారు. సంవత్సరం లో కార్యాలయం పూర్తి చేస్తామని కూటమి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ రాంబాబు, ఏపి గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంట రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పమిడి శ్రీనివాసరావు, మల్లాయపాలెం సొసైటీ అధ్యక్షులు కుర్రి సుబ్బారెడ్డి, కోయవారి పాలెం ఎంపీటీసీ కొర్రపాటి మధుసూదన్ రావు,తిక్కిరెడ్డి పాలెం సర్పంచ్ జగన్ మోహన్ రావు, మాజీ ఎంపీపీ సీహెచ్ శ్రీనివాస్ రావు, మాజీ జెడ్పిటిసి భాగ్యరావు, జనసేన మండల అధ్యక్షులు సాంబశివరావు, నాయకులు వెలివెల్లి సుబ్బారావు, చిన్నం శ్రీకాంత్ ,కోటపాటి సదాశివరావు , గౌలపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న వ్యవసాయశాఖ సభ్యులు

ఎరువుల అమ్మకాలు నిలిపివేత

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని చేబ్రోలు, శేకూరు, వడ్లమూడి గ్రామాలలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలను రాష్ట్ర తనిఖీ బృందం అధికారి ఎం.సునీల్, ఎడిఎ, గన్నవరం, కమిషనరేట్ కార్యాలయ వ్యవసాయ అధికారి బి.సురేష్ బాబు, పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు వి.రామ కోటేశ్వరీ, స్థానిక వ్యవసాయ అధికారి పి . ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో యూరియా నిల్వలు, వాటి అమ్ముదల, ఇతర ఎరువుల లభ్యత గురించి తనిఖీ చేయడం జరిగిందని ఎ ఓ ప్రియదర్శిని తెలిపారు . శేకూరు , మరియు వడ్లమూడి గ్రామంలో రెండు దుకాణాలలో సరియైన అనుమతి పత్రాలు చూపనందున మరియు బిల్లులు మీద రైతు సంతకాలు లేనందున దాదాపు 85.4 మెట్రిట్టనుల ఎరువులను అమ్మకాలు నిలిపివేయడం జరిగినదని తెలిపారు . నిలుపుదల చేసిన ఎరువులు విలువ దాదాపు రూ. 15,19,870/- ఉంటుందని తెలిపారు. ఇంకను మండలంలో ఎవరైనా ఎరువులు ఎం ఆర్ పి కంటే అధిక రేట్లు అమ్మినాకాని , సరైన పత్రాలు లేకుండా ఎరువులు అమ్మినా వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలియచేశారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి -గుంటూరు

యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, జి.ఓ బుక్ లను గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యూ.రాజశేఖర రావు, ఎం.కళాధర్ యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్ వారిక ఎంతో ఉపయుక్తంగా ఉందని కలెక్టర్ కి వివరించారు. అలాగే డ్రగ్స్ ను పారతోలదాం అనే కరపత్రాన్ని కలెక్టర్ అందించారు. విద్యార్థులకోసం, సమాజ అభివ ద్ధి కోసం యూటి ఎఫ్ చేస్తున్న క షిని కలెక్టర్ అభినందించారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం. హనుమంతరావు, జిల్లా సహా అధ్యక్షురాలు ఎం. డి షకీలా బేగం, సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సి. హెచ్ ఆదినారాయణ, ఎం. కోటిరెడ్డి, బి. ప్రసాదు, ఆడిట్ కమిటీ సభ్యులు కె. ప్రేమ్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్ గఫార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాజీ బాబా, యోగానంద్, నయీమ్, ప్రసాద్, అన్సార్, నరసింహారావు పాల్గొన్నారు.

బహుళఅంతస్తుల నిర్మాణాలకు డ్రెయినేజి సిస్టం ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

అపార్ట్‌మెంట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయబోమని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ కృష్ణబాబు నగర్, వికాస్ నగర్, జెకెసి నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను, ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్‌లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్‌లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీ ప్లాన్‌లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్‌మెన్ రూమ్ అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్‌ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం జనవరి 3 నుండి గుంటూరు నగరంలోని నల్లపాడు రోడ్ లో జరగనున్న సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిషియన్స్ సొసైటీ (సరాస్) మేళా జరిగే ప్రాంతంలో పారిశుధ్య, మెరక పనులను పరిశీలించి పనుల వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.పర్యటనలో ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

కవిత్వంలో సంక్షిప్తతకు ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రతినెలా నిర్వహిస్తున్న కవిత్వంతో కాసేపు కార్యక్రమాన్ని సోమవారం మేడిశెట్టి సుభద్రాక్రిష్ణ ఇంట్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విమర్శకురాలు డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా కవి పాణిరావు రచించిన 'నీరెళ్ళిపోతున్నా నది నాతోనే' వచన కవితా సంపుటి గురించి డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చాలా చక్కటి భావనలతో మంచి పదబంధాలతో కవితలు బాగున్నాయన్నారు. ఈ సందర్భంగా పాణిరావును అభినందించారు. సుశీలమ్మ మాట్లాడుతూ కవితలలో సంక్షిప్తతకు ప్రాధాన్యం ఇవ్వాలని, దానివలన కవిత గాఢత పెరిగి మనసుకు హత్తుకుంటుందని అన్నారు. నూతన సభ్యులుగా కనకదుర్గ, సనత్ కుమార్ హాజరయ్యారు. అనంతరం డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు గారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బండికల్లు జమదగ్ని, నానా, శ్రీవశిష్ట సోమేపల్లి, ఎస్ఎం. సుభాని, పాణిరావు, సోమేపల్లి విజయలక్ష్మి, భూసురపల్లి విజయలక్ష్మి, నారిశెట్టి విజయలక్ష్మిపాల్గొన్నారు.

భూసురపల్లి వెంకటేశ్వర్లను సత్కరిస్తున్న సాహితీవేత్తలు

6 నుండి 18 వరకు సారస్

ఏర్పాట్లపై కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ (సారస్) ప్రదర్శనను జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శనశాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా జాతీయస్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్‌లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటి చెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణను గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షించాలని అన్నారు. చిన్నారుల క్రీడా వినోదానికి అవసరగు అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్, ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ - ఫుడ్ కోర్టులు ఉంటాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షిత, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగొనాలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్‌గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, డిఆర్ఓ ఖాజావలి, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, జెడ్పీ సిఇఒ వి.జ్యోతి బసు, సెర్ప్ డిప్యూటీ సి.ఇ.ఓ ఎ.కళ్యాణ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

వేగంగా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రెవెన్యూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో రెవెన్యూ క్లినిక్‌లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని అర్జీలను స్వీకరించారు. తెనాలి, గుంటూరు రెవెన్యూ డివిజన్ సంబంధించి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఆర్డీవో శ్రీనివాసులు 18 మంది మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు మండలానికి సంబంధించి పూర్తి రెవెన్యూ రికార్డులతో రెవెన్యూ క్లినిక్‌లకు హాజరయ్యారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి అడంగల్ లో విస్తీర్ణాల సవరణలు, మార్పులు, చేర్పులు, భూ స్వభావ మార్పులు, 22ఎ నుంచి తొలగింపులు, హద్దురాళ్ల ఏర్పాటు, మ్యూటేషన్లకు సంబంధించి మొత్తం 40 అర్జీలను ప్రజలు అందించారు. రెవెన్యూ సేవలకు సంబంధించిన అన్ని అర్జీలను దరఖాస్తుదారులతో రెవెన్యూ. ఇబ్బంది ఆన్లైన్లో వెంటనే నమోదు చేయించారు. సుమోటో కలెక్షన్స్, అడంగల్ విస్తీర్ణాల మార్పులు, చేర్పులకు సంబంధించి మండల స్థాయిలో ఫారం 8 నోటీసులు సిద్ధం చేసి అందించారు. సర్వేకి సంబంధించిన వాటికి నోటీసులు సిద్ధంచేసి సర్వేచేసే తేదీని దరఖాస్తుదారులకు అందించారు. 22ఏ లిస్టులో తొలగింపు, భూ స్వభావం మార్పునకు సంబంధించిన అర్జీలను మండల స్థాయిలో పూర్తిగా వెరిఫికేషన్ చేసి రెవెన్యూ డివిజన్ స్థాయిలో వెరిఫికేషన్‌చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ప్రతిపాదనలు అందించేందుకు నిర్దేశిత కాలపరిమితిని దరఖాస్తుదారులకు తెలియజేశారు. కోర్టు పరిధిలో ఉన్నవి, సివిల్ వివాదాలకు సంబంధించినవి, పాలసీ నిర్ణయాలకు సంబంధించినవి వాస్తవ పరిస్థితులను అర్జీదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఎండార్స్‌మెంట్లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్‌లో అందించిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సక్రమంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను రెవెన్యూ డివిజన్ అధికారులు తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు ఆర్డీవో నిరంతరం పర్యవేక్షిస్తూ తహసిల్దారులకు అవసరమైన సూచనలు అందించాలన్నారు.గ్రీవెన్స్‌లో మొత్తం 348 అర్జీలను అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, సిపిఓ శేషశ్రీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు

పేదలకు పట్టాలివ్వాలి

అడవి తక్కెళ్ళపాడు గ్రామం, సర్వే నెంబర్ 600/1లో అర్హులైన పేదలకు పట్టాలు ఇప్పించాలని గుంటూరు టౌన్ మొబైల్ లాండ్రి యూనియన్ నాయకులు అర్జీ అందజేశారు. 2011లో అడవి తక్కెళ్లపాడులోని సదరు ప్రభుత్వ అసైన్డ్ భూమిలో ఇళ్లు వేసుకొని నివశిస్తుండగా కొందరు కక్షపూరితంగా ఆ స్థలం కాజేయాలనే ఉద్దేశంతో జెసిబిలు తెచ్చి, డిపార్ట్‌మెంట్ వారి అండదండలతో అప్పటి ఎంఆర్ఓ తాతా మోహన్‌రావు పోలీసులతో వచ్చి ఇళ్లు పడగొట్టారన్నారు. మాపై కేసులు పెట్టి అక్కడి నుండి వెళ్లగొట్టారన్నారు. సుప్రీం కోర్టు ఈ విషయంలో అప్పటి ఎంఆర్ఓ తాతామోహన్‌రావును మందలించి 155 మందికి పట్టాలు ఇవ్వాలని చెప్పిందన్నారు. తర్వాత హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు కూడా పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించిందన్నారు. అప్పటి నుండి పట్టాల కోసం తిరుగుతూనే ఉన్నామని, కావున తమకు పట్టాలు ఇప్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో మిరంపల్లి బాల లింగయ్య, పి.ఈశ్వరరావు, ఎ.నరసింహారావు తదితరులున్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 31 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకొస్తే త్వరగా పరిష్కారమవుతాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా సత్వర పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు.ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ ప్రజల నుండి వివిధ విభాగాలకు సంబంధించిన 31 అర్జీలను స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఫోన్ ద్వారా కమిషనర్ 12 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న మేయర్